## రెండో టెస్టు

భారత్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఫాలో ఆన్ ఆడుతున్న వెస్టిండీస్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో అద్భుతంగా పుంజుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్ల ధాటికి కుప్పకూలినప్పటికీ, మూడో రోజు ఆటలో అద్వితీయమైన పోరాట పటిమను ప్రదర్శిస్తూ మ్యాచ్‌ను ఆసక్తికరంగా మార్చింది.


# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక






సూర్యాపేట | సోమవారం | 13-10-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:219 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం

## జేఏసీ ఏర్పాటు

**- తెలంగాణలో బీసీల ఐక్య గళం**

**- 42% రిజర్వేషన్ల కోసం జేఏసీ ఏర్పాటు**

**హైదరాబాద్,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**



తెలంగాణలో వెనుకబడిన తరగతుల (బీసీ) హక్కుల సాధన ఉద్యమం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లను సాధించడమే ఏకైక లక్ష్యంగా బీసీ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి 'తెలంగాణ బీసీ జేఏసీ' (జాయింట్ యాక్షన్ కమిటీ)ని ఏర్పాటు చేశాయి. ఈ ఐక్య కార్యాచరణ కమిటీకి చైర్మన్‌గా సీనియర్ నేత ఆర్. కృష్ణయ్య, వైస్ చైర్మన్‌గా వీజీ నారగోని ఏకగ్రీవంగా నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఆరుగురు కీలక సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు.



### కాంగ్రెస్‌కు ఓటేస్తే

# బుల్డోజర్లు వస్తాయి



- జూబ్లీహిల్స్ ప్రజలు కారు కావాలో, బుల్డోజర్ కావాలో తేల్చుకోవాలన్న కేటీఆర్
- కాంగ్రెస్ పాలనలో పేదల ఇళ్ల కూల్చివేతలు జరుగుతున్నాయని తీవ్ర ఆరోపణ
- రెండేళ్లలో రూ. 2.80 లక్షల కోట్ల అప్పులు చేశారని విమర్శ

**హైదరాబాద్,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి చిహ్నమైన 'కారు' గుర్తుకు ఓటేస్తారో, లేక విధ్వంసానికి ప్రతీకగా మారిన 'బుల్డోజర్'ను ఎంచుకుంటారో తేల్చుకోవాలని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉప ఎన్నిక ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో షేక్‌పేట్ డివిజన్‌కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు చెర్క మహేశ్ తన అనుచరులతో కలిసి బీఆర్ఎస్‌లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ ఈ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్‌లోని పేదల ఇళ్లపై బుల్డోజర్లు నడుపుతున్నారని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు.





### విశాఖలో స్మృతి మంధన సరికొత్త

## వరల్డ్ రికార్డ్

- వన్డేల్లో అత్యంత వేగంగా 5000 పరుగులు చేసిన స్మృతి మంధాన
- విశాఖపట్నం వేదికగా ఆస్ట్రేలియాపై అరుదైన ఘనత
- కేవలం 112 మ్యాచ్‌లలోనే ఈ మైలురాయిని అందుకున్న భారత ఓపెనర్

**అమరావతి,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**
భారత మహిళల క్రికెట్ జట్టు స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన వన్డే ఫార్మాట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. మహిళల వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 5,000 పరుగుల మైలురాయిని అందుకున్న క్రీడాకారిణిగా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. విశాఖపట్నంలోని ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచకప్ మ్యాచ్‌లో ఆదివారం ఆమె ఈ అరుదైన ఘనతను సాధించింది.

## తాలిబన్ల ఎదురుదాడి

**- పాక్ సోల్జర్లు 15 మంది మృతి**

**- కాల్పులతో విరుచుకుపడ్డ ఆఫ్ఘనిస్థాన్ దళాలు**

**అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**



ఆఫ్ఘనిస్థాన్ భూభాగంపై పాకిస్థాన్ చేసిన వైమానిక దాడులకు ప్రతీకారంగా తాలిబన్లు కాల్పులతో విరుచుకుపడుతున్నారు. సరిహద్దుల్లోని పాక్ జవాన్లపై మెరుపు దాడులు చేసి ఔట్ పోస్టులను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ దాడుల్లో ఇప్పటి వరకు 15 మంది పాక్ సైనికులు మరణించినట్లు సమాచారం.



### విశాఖకు పదేళ్ల

## సమయం చాలు

- ఆంధ్రప్రదేశ్‌కు విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా రూపకల్పన
- 2047 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
- ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ విధానమని స్పష్టీకరణ

**అమరావతి,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**
ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి కాగా, రాష్ట్రాభివృద్ధిలో కీలకమైన ఆర్థిక రాజధానిగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దనున్నట్లు ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 2047 నాటికి విశాఖను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రకటించారు. విశాఖలో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం రిషికొండలో జరిగిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసంగించారు.

### ఎస్ఆర్ఎస్పీ-2కి ఆర్డీఆర్ అని

# నామకరణం చేస్తాం

**దామోదర్ రెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని హామీ**

- తుంగతుర్తి సభలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నల్గొండకు గోదావరి జలాలు ఆయన చలవేనన్న సీఎం
- 24 గంటల్లోనే జీవో జారీ చేస్తామని వెల్లడి

**సూర్యాపేట,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**
తెలంగాణ దివంగత మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరుదైన గౌరవం ప్రకటించారు. ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేలా ఎస్సారెస్పీ-2 ప్రాజెక్టుకు 'రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రాజెక్టు'గా నామకరణం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు రానున్న 24 గంటల్లోనే అధికారికంగా జీవో (ప్రభుత్వ ఉత్తర్వు) జారీ చేస్తామని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో ఆదివారం నిర్వహించిన రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్మారక సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

### గచ్చిబౌలి ఏఐజీ

## ఆసుపత్రిలో ఉద్రిక్తత

- గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్తత
- కాలేయ మార్పిడి చికిత్స పొందుతూ మురళీధర్ అనే వ్యక్తి మృతి



**హైదరాబాద్,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**
హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రి వద్ద శనివారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. కాలేయ మార్పిడి చికిత్స పొందుతున్న ఓ వ్యక్తి మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ అతని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. భారీగా డబ్బులు వసూలు చేసి, చివరికి ప్రాణాలు తీశారని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, కుత్బుల్లాపూర్‌కు చెందిన మురళీధర్ (40) కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స కోసం 45 రోజుల క్రితం ఏఐజీ ఆసుపత్రిలో చేరారు. కాలేయ మార్పిడి అవసరమని వైద్యులు చెప్పడంతో, అవయవదానం కోసం జీవన్‌దాన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే, మురళీధర్ వయసు 40 ఏళ్లు కాగా, ఆసుపత్రి సిబ్బంది పొరపాటున 60 ఏళ్లుగా నమోదు చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ తప్పిదం వల్ల అవయవదాతలు ఎవరూ ముందుకు రాలేదని, దీంతో చివరికి అతని భార్యే కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకొచ్చారని వారు తెలిపారు. ఈ 45 రోజుల చికిత్స కోసం తాము సుమారు రూ. 85 లక్షలు చెల్లించామని, ఉన్న ఒక్క ఇంటిని అమ్మి డబ్బు కట్టామని మృతుడి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.



### ఢిల్లీలోని

## ఎంబసీ మాదే


- ఢిల్లీలోని అఫ్ఘాన్ రాయబార కార్యాలయం తమదేనన్న మంత్రి ముత్తఖీ
- మీడియా సమావేశంలో తాలిబన్ల జెండా ప్రదర్శన

**న్యూఢిల్లీ,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**
భారత్‌లో పర్యటిస్తున్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ సంచలన ప్రకటన చేశారు. న్యూఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయం పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందని స్పష్టం చేశారు. ఆదివారం ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తన ముందు, వెనుక ఇస్లామిక్ ఎమిరేట్ (తాలిబన్) జెండాను ఉంచి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

### నకిలీ మద్యం నిగ్గు

## తేల్చేందుకు 'సిట్'

**అమరావతి,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**



రాష్ట్రంలో తీవ్ర కలకలం సృష్టిస్తున్న ములకలచెరువు నకిలీ మద్యం వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏలూరు రేంజి ఐజీ జీవీజీ అశోక్ కుమార్ ఈ బృందానికి నేతృత్వం వహిస్తారని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. నేటి నుంచే నామినేషన్లు

- షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద 144 సెక్షన్ విధింపు
- నామినేషన్ వేసే అభ్యర్థితో పాటు నలుగురికే లోపలికి అనుమతి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఖరారు.. బీజేపీపై ఉత్కంఠ
- 18 చెక్‌పోస్టులతో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

**హైదరాబాద్,అక్టోబర్12,(నిజం చెప్తుతాం)**




జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. సోమవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుండటంతో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ప్రక్రియను శాంతియుతంగా నిర్వహించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ల కేంద్రంగా ఉన్న షేక్‌పేట తహసీల్దార్ కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఉప ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులు ర్యాలీలుగా వచ్చే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు.

# స్వర్గస్తులైన సహచరుడి కూతురు వివాహానికి ఓ.సి.పి.1 డ్రాగ్ లైన్ ఉద్యోగుల ఉదార సహాయం

రామగుండం అక్టోబర్ 12, (నిజం న్యూస్) తమతో 35 సంవత్సరాలు పాటు పనిచేసి,స్వర్గస్తులైన జహీద్ కూతురు వివాహం సందర్భంగా,ఓసిపి-1 డ్రాగ్ లైన్ ఉద్యోగులందరూ కలసి,మానవతా భావంతో ముందుకు వచ్చారు.మొత్తం రూ.65,500 సహాయాన్ని సమకూర్చి,తమ ప్రతినిధులు మాజీ డీజీఎం కొత్త కిషన్,ఆపరేటర్ చంద్రపాల్ చేతుల మీదుగా,ఆదివారం గోదావరిఖని అశోకనగర్ లోని,వారి గృహంలో స్వర్గీయ జహీద్ కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా.. ఉద్యోగులు మాట్లాడుతూ...తమతో కలిసి పనిచేసిన సహచరుడి కుటుంబం పట్ల మన బాధ్యతగా, భావించి,అందరం సమిష్టిగా నిర్ణయించి ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టాం. దీనికి సహకరించిన ప్రతి ఒక్క డ్రాగ్ లైన్ సభ్యునికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...తమను గుర్తు పెట్టుకుని పెద్దమనసుతో సహాయం



అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో..మాజీ డ్రాగ్ లైన్ ఆపరేటర్ రామ్మోహన్,కుటుంబ సభ్యులు ఇజాజ్,అమేనా, ఖయ్యుమ్,జెబా తబస్సుమ్ లు పాల్గొన్నారు.

# బందుకు సంపూర్ణ మద్దతు తెలిపిన బీసీ జాగృతి సేన

జడ్చర్ల అక్టోబర్ 12, (నిజం చెపుతాం) బీసీజాగృతి సేన, బీసీ విద్యార్థి సంఘము ప్రజాసంఘాల ఆధ్వర్యంలోప్రజాసంఘాల ఆధ్వర్యంలోఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోబీసీ విద్యార్థి సంఘము జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినకార్యక్రమం లో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, విద్యార్థి సంఘము జిల్లా అధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, ఫకీర్ హక్కుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు ఫకీర్ జహంగీర్ పాషా లుమాట్లాడుతూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 14న రాష్ట్ర బంద్ కు 22 బీసీ సంఘాలు మద్దతు సమావేశం.స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈనెల 14న మంగళవారం రాష్ట్ర బంద్ జరపాలని బీసీ సంఘాలు కుల సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి బిసి రిజర్వేషన్ ను ఆపడం బీసీల నూట కాడి ముద్ద లాక్కోవడం మైనని ధ్వజమెత్తారు..ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం. భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారు.. నోటిఫికేషన్ వేలాదిమంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు ఎలా స్టై ఇస్తారు. కేసు నాలుగు



రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది. నోటిఫికేషన్ ఇచిన తరువాత ఎలా ఇస్తారని ప్రస్నిచారు.పట్టణం లో అన్ని కుల ప్రజాసంఘాల నాయకుల మద్దతు తో బందు కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు

ఈ కార్యక్రమం లో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు గౌడుగు నర్సిములు, మండల కార్యదర్శి సురభి రఘు, నాగేష్, శివ శంకర్, మధుసూదన్, కృష్ణ, శేఖర్, జహీర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# డిజేఎఫ్ పేరును దుర్వినియోగం చేస్తే సహించేదిలేదు

రామగుండం అక్టోబర్ 12, (నిజం న్యూస్) జిల్లాల కమిటీ తర్వాతే రాష్ట్రాధ్యక్షుడి నియామకం.. డిజేఎఫ్ వ్యవస్థాపక నేతల స్పష్టీకరణ.. జర్నలిస్టు డెమోక్రటిక్ ఫెడరేషన్ పేరును దుర్వినియోగం చేసే వ్యక్తులపై చర్యలుంటాయని ఆ సంఘం వ్యవస్థాపక సభ్యులు స్పష్టం చేశారు.ఆదివారం పెద్దపల్లి ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,డిజేఎఫ్ స్థాపించే సమయంలో.. మానసాని క్రిష్ణారెడ్డి అనేవ్యక్తిని రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని,అయితే సంఘ నిబంధనలు విరుద్ధంగా,వ్యవస్థాపక సభ్యులకు సమాచారం తెలపకుండా తనను జాతీయాధ్యక్షుడిగా ప్రకటించుకోవడం జరిగిందని వివరించారు.దీంతో అతడిని పదివి నుండి తొలగించినట్లు పేర్కొన్నారు.ఇకపై డిజేఎఫ్ పేరుతో ఎక్కడైనా కార్యక్రమాలు చేపడితే సహించేదిలేదని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న రాష్ట్ర, జాతీయ కమిటీలు అన్నింటిని రద్దు చేసినట్లు తెలిపిన వారు జిల్లాల కమిటీల అనంతరం నూతన రాష్ట్రఅధ్యక్షుడి నియామకం ఉంటుందని స్పష్టం చేశారు.నూతన కమిటీలు పూర్తయ్యే వరకు రాష్ట్ర కన్వీనరుగా ఏనుగు మల్లారెడ్డి, కోకన్వీనరుగా




శ్రీనివాసరావు జాదవ్, జిల్లా కన్వీనరుగా నారమల్ల విజయ్ కుమార్, కోకన్వీనరుగా అరికిల్ల జయకుమార్ తాత్కాలిక బాధ్యతల్లో కొనసాగుతారన్నారు. ఈ సమావేశంలో డిజేఎఫ్ వ్యవస్థాపక ఉపాధ్యక్షులు బీరం తేజోమూర్తి,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు జాదవ్, సంయుక్త కార్యదర్శి మాసం రత్నాకర్, కోశాధికారి ఏనుగు మల్లారెడ్డి,కార్యవర్గ సభ్యులు నీలాల శ్రీనివాస్,నారమల్ల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిసిసి కార్యాలయంలో సంగతన్ శ్రీజన్ అభియాన్

**- కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి**

జడ్చర్ల అక్టోబర్ 12 (నిజం చెపుతాం)కాంగ్రెస్ బలపరచడమే సంగతన్ శ్రీజన్ అభియాన్ లక్ష్యం ఎమ్మెల్యేకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐసిసి అబ్జర్వర్ కర్ణాటక ఎమ్మెల్సీ ఎం.నారాయణస్వామి పీసీసీ అబ్జర్వర్ ఎమ్మెల్యే గణేష్, రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జాకీర్ ఉస్మా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ ౹ కాంగ్రెస్ పార్టీ బలపరచడమే సంగతన్ శ్రీజన్ అభియాన్ ప్రధాన ఉద్దేశమని, ప్రతి గ్రామం, ప్రతి బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలతో సమన్వయం పెంచి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలలో కాంగ్రెస్ సిద్ధాంతాలను మరింత




బలోపేతం చేయడం, యువతలో నూతన ఉత్సాహాన్ని నింపడం ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు.

# గ్రూపు వన్ లో డిఎస్పిగా సెలెక్ట్ అయిన రాహుల్ కి ఘనంగా సన్మానం

**- హుజూర్నగర్ సిఐ చరమందరాజు ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, అక్టోబర్ 12/నిజం చెపుతాం న్యూస్:నేరేడుచర్లహాహొపట్టణనానికి చెందిన దాసరి రాహుల్ గ్రూప్ వన్ లో డీస్పీ గా సెలెక్ట్ అయినందునహహొస్థానిక ఎస్సై ఎ. రవీందర్,హహొహుజుర్నగర్ సీఐ. చరమంద రాజు శనివారం సాయంత్రం రాహుల్ కలసి అభినందించి శాలువాతో సత్కారించినారు ఈ కార్యక్రమం లో రాహుల్ తండ్రి దాసరి శ్రీనివాస్ రావు తాత చింతమల్ల సైదులు, చింతమల్ల రాంబాబు, కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. .



# అపోహలు వీడండి.. నేత్రదానంకు ముందుకు రండీ..!

రామగుండం అక్టోబర్ 12,( నిజం న్యూస్)

– నేత్రదాత కీర్తిశేషులు డాక్టర్ బండి మల్లయ్య సంస్మరణలో వక్తల పిలుపు

– కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ అభినందన పత్రం కమాన్పూర్ లైన్స్ క్లబ్ ఆర్థిక చేయూత

అపోహలు,అనుమానాలు వీడి మరణానంతరం నేత్రదానం చేసి,ఇద్దరికి చూపును ప్రసాధించ దానికి అందరూ..ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పిలుపునిచ్చారు.వర్తక సంఘం అధ్యక్షులు బెల్లంకొండ విజేందర్ రెడ్డి డాక్టర్ గా మల్లయ్య చేసిన సేవలను కొనియాడారు. ఎనిమిదవ కాలనీలో నివసించే బండి మల్లయ్య ఇటీవల మృతి చెందగా.. కుటుంబ సభ్యులు మల్లయ్య నేత్రాలను దానం చేసి,ఇద్దరికి వెలుగులు ప్రసాదించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, మృతుని నివాసంలో ఆదివారం సదాశయ ఫౌండేషన్ కమాన్పూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. సంస్మరణ సభ నిర్వహించారు.ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నేత్రదాతకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను సత్కరించి, అభినందన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ...ఇంటి పెద్దను కోల్పోయిన కోల్పోయిన విషాదంలో కూడా నేత్రాలు దానం చేసి ఇద్దరికీ చూపును




ప్రసాదించిన మృతుని కుమారుడు ఓంకార్ కూతురు చండీశ్వరి పలువురికి ఆదర్శంగా నిలిచారని, కొనియాడారు.అన్ని దానల్లో కెళ్ల నేత్రదానం మహా పుణ్యకార్యం అని వివరించారు.ఈ కార్యక్రమంలో..సదాశయ బాధ్యులు యోగా బాలన్న, వీరారెడ్డి,రవి,మహేందర్ రెడ్డి,బంధుమిత్రులు పాల్గొన్నారు.నేత్రదాత కుటుంబ సభ్యులను కమాన్పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి,కార్యదర్శి నల్లవెల్లి శంకర్,జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,జాతీయ కార్యదర్శి భీష్మాచారి,ప్రచార కార్యదర్శి వాసు,సలహాదారులు చంద్రమౌళి,మహిళా అధ్యక్షురాలు వెల్డి కవిత, అభినందించారు.

# శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్ టు కు రామిరెడ్డి దామోదర్ రెడ్డి ఎస్సారెస్పీ ప్రాజెక్టుగా నామకరణం చేస్తాం

**- తుంగతుర్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి**

సూర్యపేట,అక్టోబర్12,(నిజం చెపుతాం) శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఫేస్- 2 కు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్ట్ గా నామకరణం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి తెలిపారు.ఆదివారం అయన సూర్యాపేట జిల్లా ,తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో దివంగత మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు హాజరై దివంగత నేతకు ఘనంగా నివాళులర్పించారు. రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ దివంగత రామిరెడ్డి దామోదర్ రెడ్డి శాసనసభ్యులుగా,మంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు, త్యాగాలు మర్చిపోలేనివని అన్నారు. ఎస్సారెస్పీ జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాకు తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని తరమడంలో దామోదర్ రెడ్డి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకొని ఎస్సారెస్పీ పేస్ -2 ప్రాజెక్టుకు రాం రెడ్డి దామోదర్ రెడ్డి (ఆర్ డి ఆర్ ఎస్ ఆర్ ఎస్ పి ) 2 గా నామకరణం చేస్తామని ఇదే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఇందుకు సంబంధించి 24 గంటల్లో జీవోనుఇస్తామని చెప్పారు .అంతేకాక ఎస్ ఆర్ ఎస్ పి లో పూడికతీత ,కాలువల లైనింగ్ పనులను చేపడతామన్నారు .రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని ముఖ్యమంత్రి తెలిపారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,రాష్ట్ర నీటిపారుదల,



పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి ,పలువురు శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, తదితరులు మాట్లాడారు.మాజీ మంత్రి జానారెడ్డి, ఎం ఎల్ సి శంకర్ నాయక్,తుంగతుర్తి ఎం ఎల్ ఏ మందుల సామేల్,ఎం ఎల్ సి అద్దంకి దయాకర్, కొత్తగూడెం ఎం ఎల్ ఏ కూనమనేని సాంబశివరావు,ఎం ఎల్ సి నెల్లికంటి సత్యం,సత్తుపల్లి ఎం ఎల్ ఏ రాగమయి,తదితరులు మాట్లాడారు.డిప్యూటీ స్పీకర్ రామచందర్ నాయక్,కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,చెవిటి వెంకన్న యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న జరిగే బంద్‌కు సహకరించండి

హుజూర్ నగర్ అక్టోబర్ 12 నిజం చెపుతాం న్యూస్అన్ని వర్గాల వారికి బీసీ నేతల విజ్ఞప్తి బీసీలకు స్థానిక సంస్థల్లో 42 రిజర్వేషన్ విషయముపట్ల హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఈనెల 14 న తెలంగాణలో జరగనున్న బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ , సిఐటియు నాయకులు ఎల్క సోమయ్య గౌడ్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు ములకలపల్లి రాంబాబు లు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు వారు హుజూర్ నగర్ లోని బీసీ ముఖ్య నేతలతో, ప్రజాసంఘాల నాయకులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.... గత ఎనిమిది దశాబ్దాలుగా బీసీలు సామాజికంగా రాజకీయంగా విద్యా పరంగా ఉపాధి పరంగా అణచివేతకు గురవుతున్నారని బీసీ సంఘాల నేతలు వివిధ రూపాల్లో రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ స్థాయిలో చేస్తున్న అనేక ఉద్యమాలు ఆందోళన ఫలితంగా దిగి వచ్చిన ప్రభుత్వాలు ఆయా రాష్ట్రాల్లో కుల గణన చేపట్టి, ఎంతోకొంత బీసీల అభ్యున్నతి కొరకు కృషి చేస్తున్నాయని అయితే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో బిల్లు పెట్టి ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్నవారు ఆ బిల్లు ఆమోదించకుండా గత ఆరు నెలల కాలంగా బిల్లు తొక్కిపెట్టి నారని అన్నారు.ఇటీవల తెలంగాణ హై కోర్ట్ 56. 33 శాతం ఉన్న బీసీ జనాభా కేవలం 42 శాతం రిజర్వేషన్ కి అంగీకరించాయని చట్టసభల్లో 50% రిజర్వేషన్ కొరకు ఉద్యమిస్తానికి సిద్ధంగా ఉన్నాయని ఇటీవలనే



బీసీ జేఏసీ ఏర్పాటు కావడం శుభపరిణామం అని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని నిర్మించి చట్టసభల్లో 50% రిజర్వేషన్ సాధించి తీరుతామని వారు ధీమా వ్యక్తం చేశారు. రిజర్వేషన్ అనేది మా హక్కు అని మా హక్కును సాధించుకునేందుకు మడమ తిప్పని పోరాటం చేస్తామని 14వ తేదీ బంద్ లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు రావినూతల ఇందిరా, లక్కవరం గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి మధు గౌడ్, సిఐటియు నాయకులు ,ముత్యం నాగమణి, వార్డ్ అధ్యక్షులు, కర్నే కృష్ణ, వట్టికూటి శ్రీనివాస్ గౌడ్, శెట్టి శ్రీనివాస్, గంజి శివ,బండి నాగేశ్వరరావు, కొత్తూరి బ్రహ్మచారి,కొట్టు శేఖర్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కంచర్ల కుంట్ల కాశీరాం, కొట్టు బాబు, గొట్టే అంజి యాదవ్, పుప్పాల రవి, చలి కంటి గణేష్, ఆవుల వెంకటేశ్వర్లు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# మరణించిన వారి కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం

పాలేరు, నేలకొండపల్లి. అక్టోబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామంలో ఇటీవల మరణించిన ఎనిగండ్ల సత్యనారాయణ వారి కూతురు పద్మ కి, చావా ఝాన్సీ వారి కుమారుడు చావా ప్రశాంత్ కి రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, మాజీ వార్డ్ మెంబర్లు బొల్లాగాని వెంకటరామారావు, రావేళ్ళ జ్యోతిబాస్, గ్రామస్తులు రావేళ్ళ విజయ్ కుమార్, ఠాగూర్ రాంసింగ్, నీలం నాగేశ్వరావు, చెరుకూరి సురేష్, కంకణాల శివాజీ, వత్సవాయి సైదులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# స్వర్గీయ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డికి ఘన నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం

పాలేరు, తుంగతుర్తి. అక్టోబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో మాజీ మంత్రి స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి దశ దిన కర్మలో పాల్గొని వారికి ఘన నివాళులర్పించిన సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు, తదితరులు.



# ఓటు చోరీతోనే బీజేపీకి అధికారం - ఆడే గజేందర్

**- సంతకాల సేకరణ పత్రాలు విడుదల చేస్తున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

ఇచ్చోడ అక్టోబర్ 12,(నిజం చెపుతాం ఆ):ఓటు చోరీతోనే కేంద్రంలో బీజేపీ అధికారం దక్కించుకుంటోందని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్నారు. ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఓటు నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని ఆడే గజేందర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ ఓటు చోరీని ప్రజలకు స్పష్టంగా వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఓటుచోరీని ఆపి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఓటు సంతకాల సేకరణ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తమ తమ



డిక్లరేషన్ను సంతకాల ద్వారా తెలియజేయాలన్నారు. ప్రజలను సైతం చైతన్యపరిచి ఈ ఓటు చోరీపై సంతకాలను సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కల్లూరు లో తల్లిదండ్రుల జ్ఞాపకార్ధానికి రేణుకా మాత టెంపుల్ నిర్మించిన కిష్ట గౌడ్

అక్టోబర్ 12 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) కల్లూరు లో రేణుకా మాత ఆలయం ప్రారంభం తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కిష్ట గౌడ్ గొప్ప సేవ బాసర మండల గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తీగల కిష్ట గౌడ్ కల్లూరు గ్రామంలో రేణుకా మాత ఆలయాన్ని నిర్మించారు. వారి తల్లిదండ్రులైన తీగల కాషా గౌడ్, రాజవ్వ జ్ఞాపకార్థం ఆయన ఈ ఆలయాన్ని ప్రతిష్టించారు.ఈ శుభ సందర్భంగా, కిష్ట గౌడ్ ఆహ్వానం మేరకు బాసర గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై రేణుకా మాత ఆలయాన్ని సందర్శించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన కిష్ట గౌడ్ను బాసర గ్రామస్తులు అభినందించారు.



# ఇందిరమ్మ రాజ్యం, ఊరూర సంబురం

**- తాంసి మండలం కప్పర్ల లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

తాంసి అక్టోబర్ 12,(నిజం చెపుతాం) :మండల కేంద్రంలో కప్పర్ల గ్రామ పంచాయతీలో ఆదివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన తెలిపారు ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలని సూచిస్తూ, అర్హులందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాల బాలికలను భాడ్మింటన్ కు ఎంపిక చేయనున్నారు

అక్టోబర్ 12 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) నిర్మల్ బాడ్మింటన్ స్టార్లకు ఛాన్స్ జిల్లా జట్ల ఎంపిక తేదీ ఫిక్స్

జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ( ఎస్.జి.ఎఫ్.) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బాడ్మింటన్ (యు-14, యు-17 సంవత్సరాలు) బాల బాలికల జట్ల ఎంపిక నిర్వహించనున్నారు.

ఈ ఎంపికలు 2025 అక్టోబర్ 14 (మంగళవారం) రోజున జిల్లా కేంద్రంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ, బైపాస్ రోడ్డు, సెంట్ థామస్ హైస్కూల్ ఎదురుగా జరుగుతాయి.

జిల్లా విద్యాశాఖాధికారి డి. భోజన్న, ఎస్.జి.ఎఫ్. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ. రవీందర్, పిడి ( జెడ్పిహెచ్ఎస్ ముధోల్) మరియు ఆర్గనైజర్ ఎం. శ్రీనివాస్ ఈ వివరాలు తెలిపారు.

ముఖ్యమైన వివరాలు:

వేదిక: నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ, బైపాస్ రోడ్డు, సెంట్ థామస్ హైస్కూల్ ఎదురుగా, నిర్మల్.

తేదీ: 2025 అక్టోబర్ 14 (మంగళవారం).



సమయం: ఉదయం 8:30 లోపు క్రీడాకారుల వేయింగ్ పూర్తి చేయబడుతుంది.

కావాల్సిన ధ్రువ పత్రాలు (జిరాక్స్ కాపీలతో):

బోనఫైడ్ (ప్రస్తుత తరగతి).

జనన ధ్రువపత్రం (తప్పనిసరి).

గత సంవత్సరం ప్రోగ్రెస్ కార్డ్ (మార్క్స్ కార్డ్).

ఆధార్ కార్డ్.

క్రీడాకారులకు సూచన:

ప్రతి పాఠశాల నుండి గరిష్టంగా నలుగురు క్రీడాకారులు (బాలురు ఇద్దరు, బాలికలు ఇద్దరు) మాత్రమే పాల్గొనాలి. యు-17 (బాల బాలికలు) కటాఫ్ తేదీ: 01.01.2009. యు-14 (బాల బాలికలు) కటాఫ్ తేదీ: 01.01.2012.

మరిన్ని వివరాలకు కన్వీనర్/ఆర్గనైజర్ను 94900 02133 నంబర్లో సంప్రదించవచ్చు. అని తెలిపారు

# అండగా ఉంటా అధైర్య పడకండి, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నా కుటుంబం - ఆడే గజేందర్

నేరడిగొండ అక్టోబర్ 12(నిజం చెపుతాం) తాంసి మండలంలోని కప్పర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్లూరి చిన్న గంగన్న ఇటీవలే మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆడే గజేందర్ ఈ రోజు వారి ఇంటికెళ్ళి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు, అన్ని విధాల అండగా ఉంటా అని, అధైర్య పడకండి



ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నా కుటుంబం అని అన్నారు ఆయన వెంట మండల అధ్యక్షుడు కౌడల నారాయణ సీనియర్ నాయకులు కౌడల సంతోష్, మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, యువ నాయకులు యండి సద్దాం, గంద్రత్ అరుణ్, సంతోష్ మండల యువజన అధ్యక్షుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పౌరుడికి ప్రశ్నించే హక్కులు కల్పించిన రోజు

అక్టోబర్ 12 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) భారతదేశ ప్రతి పౌరుడు గర్వించదగిన రోజు అక్టోబర్ 12 ఆర్ టి ఐ ని ప్రవేశపెట్టిన రోజు పాలకుడికి ప్రజలే బాస్ అని చెప్పే చట్టం రైట్ టూ ఇన్ఫర్మేషన్ భారత పౌరుడికి పశ్నించే హక్కును అందించిన రోజుప్రభుత్వం నడుపుతున్న బస్సు ఎటు పోతోంది? మీ పన్ను డబ్బులు ఎక్కడ ఖర్చు చేస్తున్నారు మీ కోసం రూపొందించిన పథకం ఎక్కడ ఆగిపోయింది? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానం తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికి ఉంది. ఆ హక్కునే చట్టబద్ధం చేసింది 2005, అక్టోబర్ 12న అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం (ఆర్టిఐ )భారత ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులు. కానీ, తరచుగా ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకత లోపించడం వల్ల, సాధారణ పౌరులు తమకు రావాల్సిన సేవలు, సమాచారాన్ని పొందడంలో ఇబ్బందులు పడ్డారు. ఈ సమస్యను రూపుమాపడానికి, ప్రతి పౌరుడికి పాలనా వ్యవహారాలపై పూర్తి అవగాహన కల్పించడానికే ఈ చట్టం పుట్టింది. ఆర్ టి ఐ.. ఎందుకంటే? పౌర సాధికారత: మీ సమస్య పరిష్కారం కోసం పై అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. ఒక (ఆర్.టి.ఐ )దరఖాస్తుతో 30 రోజుల్లోగా సమాధానం పొందే హక్కు ఉ ంటుంది. ఒకవేళ సమాచారం ఇవ్వకపోతే, అప్పీల్ చేసుకునే అవకాశం చట్టంలో ఉంది.ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని తమకు లభించిన అధికారంగా భావించి, పాలనలో చురుకైన పాత్ర పోషించాలి. ప్రభుత్వంతో ముఖాముఖి మాట్లాడేందుకు, తమ ప్రశ్నలకు జవాబులు రాబట్టుకోవడానికి %=×% ఒక బలమైన వేదిక. నేటి యువతరం ఈ శక్తిని వినియోగించుకుంటేనే ఆరోగ్యకరమైన, జవాబుదారీ సమాజం ఏర్పడుతుంది.నేడు, అక్టోబర్ 12, సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన రోజును దృష్టిలో ఉంచుకుని ఈ సమాచారం ప్రజలకు అందించడం జరిగింది

# కళ్యాణ్ నగర్ కాలనీ సమస్యలు తెలుసుకున్న నవీన్ యాదవ్





సోమాజిగూడ, అక్టోబర్ 12(నిజం చెప్తాం): జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్లోని శ్రీ సాయి శ్రీనివాస అపార్ట్మెంట్ వద్ద జరిగిన కాలనీ మీటింగ్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ నివాసులతో సాక్షాత్కారం చేసి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల అభ్యర్థనలపై శ్రద్ధ చూపుతూ, త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డైరీ కార్పొరేషన్ చైర్మన్ అమిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకుంటున్న నవీన్ యాదవ్ ప్రజల మనసులో స్థానం సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ నర్సింహ రావు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున హాజరై నవీన్ యాదవ్ కి మద్దతు ప్రకటించారు.

# మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవం...

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

శేరిలింగంపల్లి, అక్టోబర్ 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ లో జరిగిన గ్యార్వి షరీఫ్ ముబారక్ ఉత్సవంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. మత సామరస్యానికి ప్రతీక గ్యార్వి షరీఫ్ ఉత్సవమని, అందరూ సామరస్యంగా జరుపుకునే వేడుక అని అన్నారు. ఎంతో పవిత్రంగా కొలిచే గ్యార్వి షరీఫ్ ఉత్సవాన్ని భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ సంవత్సరం గ్యార్వి ఉత్సవం అన్ని హంగులతో అంగరంగ వైభవంగా జాతర వాతావరణం ఉట్టి పడేలా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలాగే గ్యార్వి షరీఫ్ పండుగను జరుపుకోవాలని సూచించారు. ఎల్లవేళలా మీ వెన్నంటే ఉండి అన్ని రకాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గఫర్, సీనియర్ నాయకులు యాదా గౌడ్, రామ్ మోహన్ రెడ్డి, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్,





స్లవీడీసీ ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, కాదర్ ఖాన్, తాహెర్, అజీజ్, షాదిక్, మహబూబ్, అలీం, ఖలీల్, అలీ, రజాక్, మీర్ అలీ, నర్సింహా, సైదులు, సత్యనారాయణ, దస్తగిరి, జగదీశ్, నాందేవ్, ముస్లిం సోదరులు స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణజీవితం కోసం - రెండు చుక్కలు!

**-మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి,అక్టోబర్ 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈ రోజు నెహ్రూ నగర్ కాలనీ 106వ డివిజన్ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రం మరియు బస్తీ హాస్పిటల్లో ఏర్పాటుచేసిన పోలియో డ్రాప్స్ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యువజన మాజీ ఉపాధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుడు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ : సంపూర్ణ ఆరోగ్యం మరియు, సురక్షిత భవిష్యత్తు కోసం ం రెండు చుక్కలే సరిపోతాయి. ఐదేళ్ల కన్నా తక్కువ వయస ఉన్న ప్రతి చిన్న పిల్లలు పోలియో డ్రాప్స్ పొందవలెను. తల్లితండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై పట్టుదలగా ఉండాలి. మరియు అన్ని మెడికల్ క్యాంప్లలో పాల్గొని నిర్దిష్ట టీకాలను అందింపజేయాలి. ఆరోగ్యసేవల పారదర్శక నిర్వహణకు స్థానిక అధికారులు కృషి చేస్తారని కోరుతున్నాను."ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, వెంకటాచారి, సోమనాథ్, గంగాధర్ గౌడ్, శంకర్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, వడ్డె శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, బాలరాజు,






శ్రీశైలం యాదవ్, కె రాజు చారి, మున్నా, వెంకట్, నర్సింహా, రజాక్, రాజేశ్వరి స్థానిక అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య శాఖ ప్రతినిధులు, నాయకులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# కల్వర్ట్ నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీ అందజేత

తలమడుగు అక్టోబర్ 12( నిజం చెపుతాం ప్రతినిధి ): భారీ వర్షాల వల్ల నీట మునిగిన తలమడుగు మండల కేంద్రము లోని చర్చి కాలనీ వద్ద కల్వర్ట్ నిర్మాణానికి 6 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీ నీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రకాష్ రావ్ ఇంద్రసేన రెడ్డి కాలనీ వాసులకు అందజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చర్చి కాలనీ మొత్తం నీట మునగడం తో కట్టు బట్టలతో కాలనీ వాసులు తల దాచుకున్నారు విషయాన్నీ గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజి జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ద్రుష్టి కి తీసుకెళ్లగా వరద తీవ్రత తగ్గించేందుకు కాలనీ వద్ద అవసరం అయినా కల్వర్ట్ నిర్మాణానికి 6 లక్షల రూపాయల ప్రొసీడింగ్ కాపీ నీ అందించడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పద్మాకర్ రెడ్డి రామ్ రెడ్డి మల్లేష్ అఖిల్ రావ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# విజయవంతమైన పల్స్ పోలియో

**- డాక్టర్ మోహన్,రఘురాం..**

మాడ్గుల అక్టోబర్ 12 (నిజం చెపుతాం)హౌమండల కేంద్రమైన మాడ్గుల ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం పరిధిలో మొత్తం చిన్నారులు 2154 మంది ఉండగా ఆదివారం 2047 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయగా మిగిలిన చిన్నారులకు సోమ వారం, మంగళవారం ఇంటింటికి తిరిగి వేయనున్నట్లు డాక్టర్ మోహన్ చెప్పారు.అలాగే ఇర్విన్ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం పరిధిలో పోలియో చుక్కల పంపిణీ విజయవంతం అయినట్లు డాక్టర్ రఘురాం చెప్పారు.ఈ కార్యక్రమం లో మనోహర్, హెల్త్ సూపర్వైజర్లు,ఏ ఎన్ ఎమ్ లు, అంగన్వాడి ఆయాలు,హౌఅంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుంది

**- ఏఐసీసీ మరియు సీఎం రేవంత్ రెడ్డి.**

పాలేరు, అక్టోబర్ 12 ( నిజం చెపుతాం న్యూస్ )రాజకీయాలలోకి వచ్చి ప్రజాసేవ కోసం సొంత ఆస్తులను సైతం ప్రజాసేవ కోసం దారబోసిన గొప్ప నాయకుడు దివంగత నేత మాజీ మంత్రి సీనియర్ నాయకుడు రామ్ రెడ్డి. మరియు ఎస్సారెస్పీ రెండవ దశకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడుతున్నాం. తుంగతుర్తికి గోదావరి జలాలు రప్పించిన ఘనత రామ్ రెడ్డిదే. కాంగ్రెస్ పార్టీ పట్టిష్టత కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు దామోదర్ రెడ్డి ఆకస్మిక మరణం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. తుంగతుర్తి లో దామన్న వలెనే మందుల సామ్యులకు 50 వేలు మెజార్టీ. దామోదర్ రెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. దామోదర్ రెడ్డి సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాలలో కొచ్చి ప్రజాసేవ కోసం సొంత ఆస్తులను సైతం ప్రజాసేవ కోసం ధార పోసిన గొప్ప నాయకుడు దేవంగత నేత మాజీ మంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన దామోదర్ రెడ్డి దశ దిన కార్యక్రమానికి హాజరై సంతాప సభలో ప్రసంగిస్తూ మాట్లాడారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే కాక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సైతం దామోదర్ రెడ్డి పేరు తెలవని వారు లేరన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా నాలుగు సార్లు, సూర్యాపేట నుండి ఒకసారి గెలుపొంది కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయడంలో అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడని అన్నారు. ఫ్లోరైడ్ తో బాధపడుతున్న నల్లగొండ జిల్లా ప్రాంతం ప్రజలను కాపాడడానికి గోదావరి జలాలను తుంగతుర్తి ప్రాంతానికి తీసుకువచ్చిన గొప్ప నాయకుడు దామోదర్ రెడ్డి అని అన్నారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి, అటు ఖమ్మం జిల్లా ఇటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సైతం అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి అని అన్నారు. దివంగత నేత దామోదర్ రెడ్డి సోదరుడు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన వ్యక్తి అని ఇద్దరు సోదరులు జోడెద్ల మాదిరిగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశారని అన్నారు. తుంగతుర్తి ప్రాంతం సూర్యాపేట ప్రాంతం అభివృద్ధి చెందింది అంటే అది దామోదర్ రెడ్డి కృషివలనే అని అన్నారు. దామోదర్ రెడ్డి వేసిన కాంగ్రెస్ పార్టీ బీజాలు అత్యంత పటిష్టంగా ఉండటం వల్లనే గత అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టని మందుల సామ్యూల్ 50 వేల మెజార్టీతో గెలుపొందడని ఆ ఘనత దామోదర్ రెడ్డిదే అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ గెలిపించడానికి దామోదర్ రెడ్డి ముందుండేవారని కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి దామోదర్ రెడ్డి అని అభివర్ణించినారు . దామోదర్ రెడ్డి లేని లోటు కాంగ్రెస్ పార్టీలో తీర్చలేనిది అని కమిట్మెంట్తో కూడిన గొప్ప నాయకుడు కాంగ్రెస్ సిద్ధాంతాన్ని ప్రగాఢంగా నమ్మిన వ్యక్తి అని అన్నారు. దామోదర్ రెడ్డి మృతి పట్ల ఏఐసిసి అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లికార్జున కర్గే, రాహుల్ గాంధీలు ప్రత్యేకంగా సంతాపం తెలిపారని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన సందేశాన్ని వారికి అందిస్తున్నామని అన్నారు. దామోదర్ రెడ్డి కుటుంబానికి రాజకీయంగా అన్ని విధాల అటు ఏఐసీసీ ఇటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తోడుగా ఉంటుందని అన్నారు. అలాగే ఎన్నో ఉద్యమాలు చేసిన తుంగతుర్తి ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకువచ్చిన అపర భగిరీదులు దామోదర్ రెడ్డి పేరును ఎస్ఆర్ఎస్పి రెండవ దశ కాలువకు నామకరణం చేస్తున్నట్లు వేలాది మంది ప్రజల హర్షధ్వానాల మధ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దామోదర్ రెడ్డి ఆసియ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సంతాప సభలో మంత్రులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి, వి. హనుమంతరావు, దివంగత నేత దామోదర్ తనయుడు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో పాటు పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# బీసీరిజర్వేషన్ కు బిజెపి మద్దతు ఇవ్వాలి -శీతల రోష పతి


హుజూర్నగర్, అక్టోబర్ 12నిజం చెపుతాం న్యూస్ బీసీ రిజర్వేషన్ల వ్యవహారం పూర్తిగా బీజేపీ చేతుల్లోనే ఉందని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆరోపించారుహుజూర్నగర్లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయ నాటకంగా మార్చేశాయని తీవ్రంగా విమర్శించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి జీఓ నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు విధించిన స్టే విచారణలో ఉందని తెలిపారుస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిర్ణయాన్ని అసెంబ్లీ మెజారిటీతో ఆమోదించినా, గవర్నర్ ఎందుకు ఆమోదం ఇవ్వలేదని ప్రశ్నించారు. బీజేపీ నేతల ఒత్తిడితో గవర్నర్ ఆమోదం ఇవ్వలేదని ఇది బహిరంగ రహస్యం అని రోషపతి అన్నారుఈ పరిణామాల నేపథ్యంలో ఈ నెల 14వ తేదీన రాష్ట్ర బంద్కి 30 బీసీ సంఘాలు ఐక్య వేదికగా పిలుపునిచ్చినట్లు తెలిపారు. బంద్ విజయవంతం చేసేందుకు మేధావి వర్గాలు, అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు.



టీఎన్టీయూసీ తరపున బంద్కి సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు రోషపతి వెల్లడించారుఈ కార్యక్రమంలో రామయ్య వెంకన్న, కోటమ్మ, వరలక్ష్మి, అజార్ తదితరులు పాల్గొన్నారు

# మాదన్నపేట చెరువు పరిసరాలలో ప్లాస్టిక్ లేకుండా చూడాలి -కాసుల రవికుమార్

నర్సంపేట, అక్టోబర్ 12 (నిజం న్యూస్) ఒకవైపు చెరువు, మరోవైపు పచ్చటి పొలాలతో ప్రశాంతమైన వాతావరణంలో ఆహ్లాదకరంగా కనిపించే మాదన్నపేట చెరువు కట్ట ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహితంగా పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, పర్యావరణ కార్యకర్త కాసుల రవికుమార్ అన్నారు.చెరువు కట్ట పొడవునా ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం బాటిల్స్ పేరుకుపోయి చెరువు అందాన్ని దెబ్బతీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం నడకకు వెళ్లే ప్రజలు కూడా ఈ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.నర్సంపేట పరిసర ప్రాంతాల్లో ఉన్న పాకాల, మాదన్నపేట చెరువులు సహజ సౌందర్యానికి, పర్యావరణ



సమతుల్యతకు ప్రతీకలుగా ఉన్నందున వాటిని కాలుష్యం నుంచి కాపాడడం అందరి బాధ్యతగా ఆయన పిలుపునిచ్చారు.

# కార్తీకమాసం నెల ప్రారంభం సందర్భంగా షెడ్యూల్ ప్రతులను విడుదల చేసిన శివాలయం కమిటీ

**- శివాలయంలో 10/11/ 2025 సోమవారం కోటి దీపోత్సవ కార్యక్రమం.**
**- శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి శివాలయం కమిటీ ఆధ్వర్యంలో.**




నేరేడుచర్ల, అక్టోబర్ 12/నిజం చెపుతాం న్యూస్: శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి శివాలయం కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం త్వరలో ప్రారంభమవుతున్న సందర్భంగా ఆదివారం శివాలయంలో ప్రత్యేక సమావేశంలో ఆలయ కమిటీ వారు కార్తీకమాస పూజా కార్యక్రమాలు ప్రతులను విడుదల చేశారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు అభిషేకాలు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలునిర్వహించబడును శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం శివాలయం ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో కార్తీక మాసం పూజా కార్యక్రమాలు నిర్వహించబడును అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానం నేరేడుచర్ల శివాలయం లో ది. 10/ 11/ 2025 సోమవారం ఉదయం 6:30 కు కోటి దీపోత్స పూజా కార్యక్రమం జరుగును పూజా కార్యక్రమంలో 108 మంది భక్తులుగా మాత్రమే అవకాశం కలుదు ఈ పూజా కార్యక్రమంలో మీరే స్వయంగా కూర్చుని మీ స్వ హస్తాలతో కోటి లక్ష వత్తులు వెలిగించి అవకాశం కలదు భక్తులు దేవాలయంలో రూపాయి 300 చెల్లించి మీ యొక్క గోత్రనామాలు రాయించి రసీదు తీసుకోగలరు ప్రతి ఒక్కరూ లక్ష వత్తులు వెలిగించే పూజా సామాగ్రి శ్రీ శివాలయం దేవాలయం తరపున పూజా కార్యక్రమంలో కూర్చునే భక్తులకు అందించబడును, నేరేడుచర్ల యందు ది 22 /10/2025నుండి 20/11/2025 వరకు కార్తీక మాసం కావున ఈ నెల రోజులు స్వామివారికి ఉదయం 6 గంటలకు రుద్రాభిషేకం జరుగును కార్తీకమాసం నెల రోజులు అభిషేకం చేయించుకునేవారు 500 చెల్లించి దేవాలయంలో మీ యొక్క గోత్రనామాలు ఆలయ పూజారి దగ్గర రాయించుకోవాల్సిందిగా ఆలయ కమిటీ వారు తెలియజేస్తున్నార ది 10 /11 /2025 సోమవారం రోజున ఉదయం 9: 30 నిమిషాల నుండి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు జరుగును ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులందరూ పాల్గొనవలసిందిగా ఆలయ కమిటీ వారు కోరుచున్నారు ప్రతి ఒక్కరికి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం లో పాల్గొనే వారు ముందుగా ఆలయ కమిటీలో పేర్లు రాయించుకోవాలని ఆలయ కమిటీని సంప్రదించవలసిన నెంబర్లు ఫోన్ నెంబర్ :99 49331154 మీరు మీ యొక్క గోత్రనామాలు గానీ అభిషేకాలు చేయించుకునేవారు ఆలయ కమిటీ ఫోన్ నెంబర్ సంప్రదించగలరని శివాలయం పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ తెలిపారు. కార్తీకమాసం నెలరోజులు పూజలు శివాలయం ఆలయ కమిటీ ధర్మకర్త పర్యవేక్షణలో నిర్వహించబడును కావునభక్తులందరూపాల్గొనవలసిందిగా శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి శివాలయం కమిటీ తరపున తెలియజేస్తున్నాం.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

మాడ్గుల అక్టోబర్12(నిజం చెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం రాజకీయాల కతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఇటీవలహౌమాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన చిత్తపురం రవీందర్ అనారోగ్యనికి గురికావడంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆదివారం గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 60,000/-రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును బిఆర్ఎస్ నాయకులు చిత్తపురం అనిల్ కు ఆయన అందించారు.కార్యక్రమలో వెల్దండ మండల మాజీ వైస్ ఎంపీపీ



అనిల్ కుమార్,తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,వెల్దండ మండలం మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొజ్జయ్య, గణేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# గుస్సాడి షెడ్డు ప్రారంభం

తలమడుగు అక్టోబర్ 12( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలం లచ్చంపూర్ గ్రామంలో ఎస్టి కాలనీలో గత కొన్ని సంవత్సరాల నుండి అసంపూర్తిగా గుసాడి షెడ్డు ఉండగా ఈ విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అసంపూర్తిగా ఉన్న షెడ్డు ను పూర్తి చెయ్యడానికి అవసరం అయినా 30 వేల రూపాయల ఆర్థిక సహాయం చేసి పూర్తి చేశారు షెడ్డు పూర్తి అయినా సందర్భంగా మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి గ్రామస్తులతో కలిసి గుస్సాడి షెడ్డు కలసి ప్రారంభించారుఈ సందర్బంగా మాజీ జడ్పీటీసీ గణేష్ రెడ్డి నీ శాలువా తో గ్రామస్తులు సత్కరించారు ఈ కార్యక్రమంలో పల్లి బి కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కే విట్టల్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు జంగు పటేల్ గ్రామ పటేల్ మాజన్ దేవారి ఆదివాసి మహిళలు తదితరులు పాల్గొన్నారు



## 1962 సిబ్బంది సమయస్ఫూర్తితో గొర్రెకు ప్రాణం పోసిన ఘటన

**- డాక్టర్ నీలిమ మార్గదర్శకతలో విజయవంతమైన పశు ప్రసవం"**

కొత్తగూడ మండల రిపోర్టర్ అక్టోబర్ 12(నిజం న్యూస్)గూడూరు మండలం లైన్ తండా గ్రామానికి చెందిన రైతు వీరన్న పెంచుతున్న ఒక గొర్రె ప్రసవ సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంది. వైద్యపరంగా ఇది తల వెనుకకు విచలనం మరియు ముందరి అవయవాల విచలనం గా గుర్తించబడింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే 1962 పశుసంరక్షణ హెల్ప్లైన్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది. బృందంలో ఉన్న డాక్టర్ నీలిమ, ప్యారావెట్ ప్రవళిక, మరియు కెప్టెన్ శివప్రసాద్ సమన్వయంతో అత్యవసర వైద్య చర్యలు చేపట్టి విజయవంతంగా ప్రసవం జరిపించారు.వైద్యులు ఈ కేసును లిహై రిస్క్ (అధిక ప్రమాదం)లిగా పేర్కొన్నప్పటికీ, 1962 సిబ్బంది సమయస్ఫూర్తి, నైపుణ్యం, సేవాస్ఫూర్తితో గొర్రె ప్రాణాన్ని రక్షించారు.రైతు వీరన్న మాట్లాడుతూ, "డాక్టర్ నీలిమ గారి మార్గదర్శకతలో 1962 బృందం వేగంగా స్పందించకపోతే గొర్రె ప్రాణం పోయేది" అని అభిప్రాయపడ్డారు. గ్రామస్థులు మరియు జివికె ఈఎంఆర్ఐ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ పాటి శివ కుమార్, ఈ ఎం ఈ బత్తిని మహేష్ లు పశుసంరక్షణ సిబ్బందిని అభినందించారు.



## ఆర్థిక సహాయం అందించిన టెన్త్ క్లాస్ విద్యార్థులు

**- ఆర్థిక సహాయంగా 50 వేల రూపాయలు అందించిన టెన్త్ క్లాస్ మెంట్ కందికట్ల సంగీత రంజిత్ కుమార్**

గూడూరు ప్రతినిధి అక్టోబర్12 నిజం చెబుతాం గూడూరు మండలం మరిమిట్ట గ్రామపంచాయతీలో దాసరి అజిత్ కుమార్ యొక్క దశ దినకర్మ కు 50 వేల రూపాయలు అందించిన టెన్త్ క్లాస్ మెంట్ కందికట్ల రంజిత్ వారు మాట్లాడుతూ అన్నివేళలా వారి కుటుంబానికి భరోసాగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో నరేష్ పృథ్వీరాజ్ శేఖర్ రంజిత్ సుధాకర్ నవీన్ సంతోష్ మనోజ్ మరియు తోటి ఫ్రెండ్స్ హాజరు కావడం జరిగింది





# జిల్లా కమిటీని,డిజెఎఫ్ నాయకులను ఘనంగా.. సన్మానించిన,డి జె ఎఫ్ వ్యవస్థాపకులు



రామగుండం అక్టోబర్ 12, (నిజం న్యూస్) కల్లెపెల్లి కుమార్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడి హయాంలో జిల్లాలోని,జర్నలిస్టు పిల్లలకు విద్యాసంస్థల్లో 50% ఫీజు రాయితీని సాధించిన ఘనతను పురస్కరించుకొని, ఆదివారం రోజున,పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో డిజెఎఫ్ వ్యవస్థాపక సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ జీవో సాధన కోసం కృషిచేసిన జిల్లా జిల్లా కమిటీని,డిజెఎఫ్ నాయకులను,సభ్యులను అభినందించారు.పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా విద్యాధికారి జారీచేసిన జీవో జారి పత్రాన్ని కల్లెపెల్లి కుమార్ డీజేఎఫ్ వ్యవస్థాపకులకు అందజేయగా,డి జె ఎఫ్ హక్కుల సాధన పోరాటంలో భాగంగా..ఫీజు రాయితీ సాధించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ జీవో వల్ల పెద్దపెల్లి జిల్లాలోని జర్నలిస్టు లకు,ఆర్థికంగా ఎంతో దోహదపడుతుందని,ఈ జీవో రాష్ట్రవ్యాప్తంగా అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామన్నారు.ఈ పోరాట ఫలితాన్ని పెద్దపల్లి జిల్లా జర్నలిస్టులు అందరూ..సద్వినియోగం చేసుకోవాలని, జర్నలిస్టులకు లబ్ధి చేకూరే హక్కులు,సంక్షేమ పథకాల కోసం డీజేఎఫ్ భవిష్యత్తులో కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యచరణ రూపొందిస్తామని డీజేఎఫ్ వ్యవస్థాపకులు పేర్కొన్నారు.

# 14న తలపెట్టిన బీసీ జేఏసీ బంద్ ను జయప్రదం చేయండి,



గార్ల అక్టోబర్ 13, నిజం న్యూస్:- తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాలు తమ రిజర్వేషన్లపై ఈనెల 14న బీసీ జాక్ తల పెట్టిన బంద్ కు అన్ని కుల, ప్రజా సంఘాలు శ్రేణులు ప్రజలు మద్దతు ఇవ్వాలని మండల పలువురు బీసీ సంఘాల నాయకులు కోరారు. పార్టీలకు అతీతంగా స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన బీసీ సామాజిక వర్గం శ్రేణుల సమావేశంలో పలువురు బీసీ సంఘాల నాయకులు, శ్రేణులు ప్రసంగించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న బీసీ, ఎస్సీ లకు వచ్చే రిజర్వేషన్ ని గతంలో లాగా అమలు చేయాలని అన్ రిజర్వ్ ను, ఎత్తివేసి బీసీ ఎస్సీ లకు రిజర్వేషన్లతో కూడిన జాబితా కేటాయింపులు ఉండాలని,లేని పక్షంలో బీసీలు రాజకీయంగా మసక బారుతారని సంఘ నాయకులు ప్రసంగించారు. అలాగే, పెంచిన 42 శాతం బీసీ రిజర్వేషన్ కొనసాగే వరకు బీసీ సంఘాలు, ప్రజలు యువత సమన్వయ పోరుతో ఉద్యమించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో కూడిన ప్రక్రియ కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో సూత్రపు రాజు యాదవ్, శీలంశెట్టి రమేష్ నాయుడు, వజ్రం నాగేశ్వరావు, జంపాల వెంకన్న ,కోట ఉత్తరయ్య, తాళ్లూరి శ్రీనివాస్, విద్యాసాగర్, కట్టా రమేష్ ఆగాల రామారావు, అలవాల క్రాంతి, జిల్లా నాగరాజు, ములకలపల్లి రాజేష్ గౌడ్ రెడ్డి మల్ల సమ్మయ్య గౌడ్ బోయిన రాకేష్ చారి, బాదం రాజేష్, కొండపల్లి కృష్ణ వేముల పిచ్చయ్య పల్లెబోయిన లింగయ్య యాదవ్, జంపాల కార్తీక్ తదితరులు పాల్గొని గార్లలో బంద్ ను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో..సత్తా చాటాలి..




రామగుండం అక్టోబర్ 12,( నిజం న్యూస్) సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థులను గెలిపించండి. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్.తేదీ:11:10.2025 నాడు, గోదావరిఖనిలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో..రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థులు తమ సత్తా చాటి ప్రజల సమస్యల పరిష్కారమే ఎజెండాగా పనిచేయాలని,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.పాలక పార్టీలు డబ్బు,కులం,మతం ప్రాధిపదికన ఎన్నికలలో పోటీ చేయాలని చూస్తున్నాయని వాటిని ఎదుర్కోవాలంటే ప్రజల సమస్యలే ప్రధానంగా ఎంచుకొని,మాస్ లైన్ ముందుకు వెళ్లాలని కోరారు.పార్టీ ప్రతిష్టను కాపాడుతూ..పార్టీ ఔన్నత్యాన్ని రక్షించుకోవాల్సిన అవసరం కార్యకర్తలపై ఉందన్నారు.పదవులపై వ్యామోహం కాకుండా ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ముందుకు వెళితే ప్రజల మద్దతు ఉంటుందన్నారు.ఎన్నికల్లో ప్రధానంగా..ప్రజల సమస్యలను ఎజెండాగా పేర్కొంటూ ముందుగా వెళ్లాలని కోరారు.రానున్న ఎన్నికల్లో మాస్ లైన్ ప్రధాన పాత్ర పోషించాలని జూపాక శ్రీనివాస్ కోరారు. గ్రామపంచాయతీలకి పాలక పార్టీలు నిధులు విధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వలన గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వలన ప్రజా పరిపాలన మందగించిందన్నారు.ఫలితంగా గ్రామీణ ప్రజలు అనేక అవస్థలు గురయ్యారని తెలిపారు.గత పాలకుల నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రేవంత్ రెడ్డిని గెలిపిస్తే అతను సైతం ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని దుయ్యబట్టారు.కులం మతం వర్గం డబ్బు వ్యామోహాలకు దూరంగా మాస్ లైన్ కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలలో.. పోటీ చేసి ప్రజల మద్దతును కూడగట్టు కోవాలని కోరారు.పార్టీ పటిష్టతకు భంగం కలిగించకుండా నీతి నిజాయితీగా ప్రజల్లో నిలబడాలని తెలిపారు.మాస్ లైన్ పార్టీ కార్యకర్తలను గెలిపించాలని,జూపాక శ్రీనివాస్ అన్నారు. అంతర్గాం మండలంలో మాస్ లైన్ ప్రజాపంథా కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు.ప్రజా సమస్యలపై ఉద్యమించడంలో..మాస్ లైన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉందన్నారు. రిజర్వేషన్లు ఏ విధంగా ఉన్నప్పటికీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో.. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్,అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న,జిల్లా కమిటీ సభ్యులు ఆడపు శంకర్, కోడిపుంజుల లక్ష్మి,గొల్లపల్లి చంద్రయ్య,పుల్లూరి నాగభూషణం,ఈసంపల్లి రాజేందర్,పెంద్యాల రమేష్ మార్త రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం వాలంటీర్లు కృషి చేయాలి






## - ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్

తొర్రూరు అక్టోబర్ 12(నిజం చెప్పుతాం)ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని ఎన్ఎస్ఎస్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరం రెండో రోజున ఉదయం 5:30 గంటలకు యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మి వాలంటీర్లకు యోగా సాధన ప్రాముఖ్యతను వివరించారు. ఆమె మాట్లాడుతూ యోగా మన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక శక్తులను సమతుల్యం చేస్తుంది. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగ సాధనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. యోగా శరీరానికి శక్తినీ, మనసుకు ప్రశాంతతనీ ఇస్తుందని, కావున వాలంటీర్లు దీనిని జీవన భాగంగా చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కేజీబీవీ దగ్గర నుండి దుబ్బ తండ వీధుల వెంబడి నిర్వహించబడింది. ఈ ర్యాలీలో 50 మంది వాలంటీర్లు ఉత్సాహంగా పాల్గొని ప్లాస్టిక్ భూతాన్ని నిర్మూలిద్దాం – పచ్చదనాన్ని పెంచుదాం, ప్లాస్టిక్ భూతం – ప్రాణాలు ఖతం, ప్లాస్టిక్ వద్దు – కాటన్ ముద్దు, ప్లాస్టిక్ నిషేధిద్దాం – పర్యావరణాన్ని రక్షిద్దాం అంటూ నినాదాలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్ఎస్ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ హాజరై ప్రకృతి మనకు ఇచ్చిన వరమని, అయితే మన అలవాట్ల కారణంగా భూమి ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడం వల్ల భూమిని, జలాలను, జంతువులను నాశనం చేస్తున్నాయని అన్నారు. సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని వాలంటీర్లకు సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం వస్త్ర సంచులు, జ్యూట్ బ్యాగ్స్ లేదా గాజు పదార్థాలు ఉపయోగించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించడంపై వాలంటీర్లు అవగాహన పెంపొందించుకొని, ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రజిని, సమత డిగ్రీ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ తండా హరీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, నవ్య, అఖిల, త్రిష, మౌనిక, స్రవంతి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

## - రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 12(నిజం న్యూస్).నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ ఆధ్వర్యంలో రంగాపురం ఎంపిటిసి స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిలుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ....స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ తరఫున అన్ని స్థానాల్లో పోటీ చేసి అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గడపగడపకు తీసుకెళుతూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరోపితమైందన్నారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు.రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తరుపున అత్యధిక స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పృద్వి, జిల్లా నాయకులు వనపర్తి మల్లయ్య,బచ్చు వెంకటేశ్వర్ రావు,వల్లే పర్వతాలు, మండల ప్రధాన కార్యదర్శిలు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్,కార్యదర్శి మర్రి నాగరాజు,కోశాధికారి మురికి మనోహర్, మండల నాయకులు ఓరుగంటి రాజు,ములుక రాజేష్, నాగిరెడ్డి రాజిరెడ్డి,కౌడగాని రాజేందర్,తిమ్మాపురం శివ, జంగిలి పద్మ,బూత్ అధ్యక్షులు బల్ల రాజు,చెట్టుపెల్లి విజేందర్, కంచె రవి, భూక్య రాజేంద్రప్రసాద్ తో పాటు కార్యకర్తలు ,నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి

తొర్రూరు అక్టోబర్ 12(నిజం చెప్పుతాం) బెస్ట్ అవైలబుల్ స్కీం పథకం సంబంధించి ఫీజు బకాయిలు విడుదల చేయాలనే డిమాండ్ చేస్తూ నేడు సోమవారం ఉదయం 10 గంటలకు తొర్రూరులో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని అడ్మిషన్స్ పేరెంట్స్ కమిటీ డివిజన్ అధ్యక్షుడు మహంకాళి సాయి మల్లు పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన మాట్లాడుతూ పిల్లలు వారి తల్లిదండ్రులు పాఠశాల యూనిఫామ్, బ్యాగులతో ఉదయం 8 గంటల వరకు తొర్రూరు గెస్ట్ హౌస్ దగ్గరికి విధిగా రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హెచ్. మహేందర్, కోశాధికారి నగేష్ తెలిపారు.

# పాముకి వైద్యం చేసిన సదాశివయ్య



జడ్చర్ల అక్టోబర్ 12 (నిజం చెపుతాం) పట్టణంలోని శ్రీ లక్ష్మీ రాజేందర్ ఇండస్ట్రీ లో పవర్ బోర్డు లో పొరపాటున చేరిన 8అడుగుల జెర్రిపోతుకి కరెంట్ షాక్ తగిలి గాయం అయ్యింది. అది గమనించిన ఇండస్ట్రీ ఓనర్ సర్పరక్షకుడు డా. సదాశివయ్య కు తెలియజేయగా ఆయన శిష్యులు శ్రీకాంత్, శివ కుమార్ లు దానిని సంరక్షించారు. అనంతరం డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లోని జీవవైవిధ్య సంరక్షణ మరియు విద్యాకేంద్రం లో చికిత్స చేశారు.

# నక్క అరవింద్ కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



భూదాన్ పోచంపల్లి, అక్టోబర్12:నిజం చెపుతాం (మహేష్):- యాదాద్రి భువనగిరి జిల్లా, భూదాన్ పోచంపల్లి మండలం, ఇంద్రియాల గ్రామమానికి చెందిన, గ్రామ పంచాయతీ సిబ్బంది అయిన నక్క మంజుల గారు ఇటీవల అనారోగ్య కారణాల వల్ల మరణించిన విషయం తెలిసిందే. ఈ హఠాత్తు మరణంతో తీవ్ర విషాదంలో మునిగిన ఆమె కుటుంబాన్ని ఆదుకోవడానికి మంజుల గారి కుమారుడు నక్క అరవింద్ తోటి పదవ తరగతి 2017-2018 సంవత్సరాల క్రితం కలసి చదివినటువంటి పూర్వ విద్యార్థులు, స్నేహితులు ముందుకు వచ్చారు. మానవత్వాన్ని చాటుకుంటూ, మంజుల గారి కూమారుని స్నేహితుల బృందం తమవంతుగా 75 కిలోల బియ్యం,కొంత 10000 రూపాయలు ఆర్థిక సాయాన్ని సేకరించి, ఆ మొత్తాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. వారి తల్లి మరణంతో బాధపడుతున్న స్నేహితుడికి మరియు వారి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించారు. కష్టకాలంలో తమ స్నేహితుడికి అండగా నిలబడాలనే వారి ప్రయత్నాన్ని ఇంద్రియాల గ్రామస్తులు అభినందించారు..నా

# బాకీ కార్డుల పంపిణీకి అనూహ్య స్పందన

## - సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 12 (నిజం చెపుతాం)వనపర్తి (20వ వార్డ్)నందు అలవికాని, ఆచరణ సాధ్యం కాని, అమలు కానీ హామీలు ఇచ్చి బకాయిపడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు.బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు, వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్ కి, నిరంజన్ రెడ్డికి అండగా నిలుస్తామని అన్నారుఈ సందర్భంగా వనపర్తి టిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి మాట్లాడుతూమహాలక్ష్మి ద్వారా మహిళకు 55000, రైతు భరోసా ద్వారా 76000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధుల ఫించన్ల ద్వారా 44000, వికలాంగుల ఫించన్ల ద్వారా 44000, కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం, రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని వివరించడం జరిగింది.దేశచరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు.ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ నాయకులు సునీల్ వాల్మీకి, ఉండేకోటి రాములు, పోతులపల్లి లక్ష్మయ్య, ఉండేకోటి బాలరాజు, బోడుపల్లి సతీష్,



# గార్ల మండల వేట వెంకటేశ్వర ఆలయ స్వామికి కొంగు బంగారం బహుకరణ.

గార్ల, అక్టోబర్ 12, నిజం న్యూస్:- కోరిక వారి కొంగు బంగారంగా వాసికెక్కిన గార్ల శ్రీ వేట వెంకటేశ్వర స్వామి కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట శివారు ముక్తాయాల అలకనంద రివర్ ప్రింట్ చెందిన అట్లూరి వీర రాఘవ రాయ చౌదరి,గౌతమి దంపతులు ఆదివారం వెండి ఆభరణాన్ని బహుకరించారు. తొలుత గార్ల మండలం పరిధిలోని మర్రి గూడెం సమీపంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 132 గ్రాముల వెండి ఆభరణాన్ని( బంగారు పూత పూసిన కాసుల పేరు)ఆలయ పూజారులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు వీర రాఘవ రాయ చౌదరి- గౌతమి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లపై అగ్రకులాల కుట్ర

**- 42% కోటా పరిరక్షణకు ఏకం కావాలి**
**- కోర్టు స్టే బాధాకరం బీసీల పొట్ట కొట్టొద్దు**
**- బంజారా గిరిజన విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో అక్టోబర్ 12 (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు అగ్రకులాల కుట్ర జరుగుతుందని బంజారా గిరిజన విద్యార్థి సమైక్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివనాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో దాదాపు 60% ఉన్న బీసీలకు సామాజిక న్యాయం అందించేందుకు ఉద్దేశించిన 42 శాతం రిజర్వేషన్ల సాధనను అడ్డుకోవడం పచ్చి దుర్మార్గం అని ధ్వజమెత్తారు. 42% బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం వెనుక ఓర్వలేని కొంతమంది కుట్రదారులు ఉన్నారని, ఇది బీసీల అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నమని శివ నాయక్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అగ్రకులాల కోసం ఈడబ్ల్యూఎస్ (ఈ డబ్ల్యూ ఎస్) రిజర్వేషన్లు తెచ్చినప్పుడు ఏ ఒక్కరూ వ్యతిరేకించలేదని గుర్తుచేశారు. బీసీలలోని పేదలకు మేలు చేసే రిజర్వేషన్లను అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమంతో సహా ఎన్నో పోరాటాల్లో ముందున్న బీసీలు నేడు తమ హక్కుల కోసం మళ్లీ ఉద్యమించాలని కోరారు

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుని దుర్మరణం

**- ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ట్రాక్టర్**




గరిడేపల్లి అక్టోబర్ 12 (నిజం చెపుతాం) సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ డీ కొని వృద్ధుని దుర్మరణం చెందినాడు. గరిడేపల్లి హెడ్ కానిస్టేబుల్ ఎం రవి తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి గ్రామానికి చెందిన బొంత సైదిరెడ్డి (75 సం.)ఆదివారం రోజు ఉదయం 11.40 గంటల సమయంలో పొనుగోడు గ్రామ శివారులో తన బంధువుల ఫంక్షన్ కు తన యొక్క ఎక్సెల్ పై వెళ్తూ గుండాలమ్మ గుడి వద్ద రోడ్ దాటుకుండగా అదే సమయంలో అప్పన్నపేట గ్రామం నుండి గరిడేపల్లి వైపు వస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ అగు బచ్చులకూరి తన యొక్క వాహనాన్ని అతివేగంగా, అజాగ్రత్తగా మరియు నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి మృతుని వాహనానికి టక్కర్ ఇచ్చి ప్రమాదం చేయగా మృతునికి తలకు, ఛాతీపై బలమైన గాయాలు కాగా, చికిత్స నిమిత్తం మిర్యాలగూడ తీసుకెళ్ళుకుండగా మార్గ మధ్యలో చనిపోయాడని మృతుని కుమారుడు బొంత మట్టారెడ్డి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించినారు.

# హాఫ్ మారథన్ పూర్తి చేసిన మ్యాకల కొమురయ్య




చందుర్తి అక్టోబర్ 12(నిజం న్యూస్):ఆదివారం కరీంనగర్ లో జరిగిన హాఫ్ మారథన్ రన్నింగ్ రేస్ లో చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన మెట్రో ఈవెనింగ్ చందుర్తి మండల రిపోర్టర్ మ్యాకల కొమురయ్య 21 కిలోమీటర్లు రన్నింగ్ పూర్తి చేసి మెడల్ సాధించారు. కరీంనగర్ సైక్లిస్ అండ్ రన్నెర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐ వి వై స్కూల్ మరియు సిద్దార్థ గ్రూప్ అఫ్ స్కూల్, కరీంనగర్ డైరీ తదితరుల స్పాన్సర్ షిప్ లో నిర్వహించిన ఈ థర్డ్ ఎడిషన్ లో 3,5,10,21 కిలోమీటర్లు విభాగల్లో రేస్ నిర్వహించారు. కొమురయ్య 21 కిలోమీటర్లు విభాగం లో పాల్గొని 1:55:26 లో రన్ పూర్తి చేశారు. 2024 సెప్టెంబర్ లో నిర్వహించిన సెకండ్ ఎడిషన్ హాఫ్ మారథన్ లో కూడా కొమురయ్య 21 కిలోమీటర్లు రన్నింగ్ పూర్తి చేసి మెడల్ పొందారు. దీనికి చందుర్తి మండల మెట్రో ఈవెనింగ్ రిపోర్టర్ కొమురయ్యని గ్రామ ప్రజలు, మండల ప్రజలు, నాయకులు అభినందించారు. మున్ముందు ఇలాంటి మరెన్నో మెడల్స్ సాధించాలి అని ఆకాంక్షించారు.

# సీసీ రోడ్డుపై మట్టి పేరుకపోవడంతో దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు

ఇల్లంతకుంట అక్టోబర్ 12(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్టాండ్ నుండి వివేకానంద చౌరస్తా వరకు అదేవిధంగా బైపాస్ రోడ్డు ను ఆనుకొని నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్డుపై మట్టి పేరుకపోవడంతో ప్రజలు దుమ్ముతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు రద్దీగా సంచరించే సమయంలో దుమ్ము ఎక్కువగా ఎగిసిపడటంతో రోడ్డుకు ఆనుకుని నివసించే వారు శ్వాసకోస సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, పంచాయతీ సిబ్బందితో సీసీ రోడ్లపై పేరుకపోయిన మట్టిని వెంటనే తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# స్వామివారి కళ్యాణం పేరుతో విదేశీ యాత్రలు చేస్తూ జేబులు నింపుకుంటున్న ఆలయ అధికారులు

**-బీజేపీ పట్టణ అధ్యక్షుడుకర్రె ప్రవీణ్**




యాదగిరిగుట్ట,అక్టోబర్12(నిజంచెపుతాం )యాదగిరిగుట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థాన ఆధ్వర్యంలో విదేశాల్లో స్వామి వారి కళ్యాణోత్సవాల పేరుతో అధికారులు,అర్చకులు జల్సాలు చేస్తున్నారని ఈమధ్య యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ ఆరోపించడంతో, దీనికి ప్రతిగా దేవస్థానం ఈవో ఇలాంటి అక్రమాలు చోటు చేసుకోవడం లేదని అన్నారు. దీనిపై ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ.. కేంద్రంలో మాట్లాడుతూ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నంలో ఈరోజు ఆలయ ఈవో ఖండించడాని భారతీయ జనతా పార్టీ తరఫున ఖండిస్తున్నామని, స్వామివారి ప్రచారానికి మరియు హిందు ధర్మ పరిరక్షణ అనే కుంటిసాకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అంతలా స్వామి వారి మహిమలు, ప్రచారం చెయ్యాలని ఉంటే మన దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో స్వామివారి కళ్యాణము జరిపి హిందూ ధర్మ ప్రచారం చేయాలని,కాని జేబులు నింపుకోవడం కొసం దేవుడి పేరు చెప్పి డీఈవో భాస్కర్ శర్మ, ఏఈవో రఘు బాబు బృందాలు అనేక సార్లు విదేశాల పర్యట చేస్తూ నాలుగు రోజుల కళ్యాణం కోసం నలభై ఐదు రోజుల పర్యటన ఎంజాయ్ చేయడానికి కాకపోతే హిందూ ధర్మ పరిరక్షణకు ఏవిదంగా చేస్తున్నారో ఆలయ ఉన్నతాధికారులు గమనించాలన్నారు, విదేశాల్లో స్వామి వారి కళ్యాణం పేరుచెప్పి దేవుడి విగ్రహాలు కారులో సీటు బెల్టులు వేసి తిప్పడం, ఇతర వ్యక్తులు ముట్టుకోవడం ధర్మ విరుద్ధంగా ఆలయ ఈవోకు కనబడటం లేదా? మన భారత దేశంలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నిసార్లు స్వామి వారి కళ్యాణం చేసారని మేము ప్రశ్నిస్తున్నాం..? అంతేకాకుండా ఇతర రాష్ట్రాలలో ఎన్నిసార్లు కళ్యాణ మహోత్సవాలు జరిపారో ఆలయ ఈవో తెలపాలని డిమాండ్ చేశారు. చింతపండు కేసులో ఏఈఓ రఘుబాబు పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, డీఈవో భాస్కర శర్మ పై అవినీతి ఆరోపణలు ఉన్న ఉన్నతాధికారులు ఎందుకు వారిని కొనసాగిస్తున్నారని ఆరోపించారు. దేవస్థానంలో అనేక అక్రమాలు చేస్తూ ఆగమన శాస్త్ర విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులపై బీజేపీ పార్టీ కొరడా జురిపిస్తుందని హెచ్చరించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వలేదు




సోమాజిగూడ, అక్టోబర్ 12(నిజం చెప్తాం): చరిత్రలోనే మొదటి సారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వలేదని మున్నూరుకాపు పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రాంప్రసాద్ పటేల్ విమర్శించారు. ఆదివారం రోజు సోమాజిగడ ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్ తో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరుకాపులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, ఉమ్మడి రాష్ట్రం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో మున్నూరుకాపులు లేని కేబినేట్ లేదన్నారు. మున్నూరుకాపులను రేవంత్ రెడ్డి చిన్న చూపు చూస్తున్నాడని, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా సరైన ప్రాతినిధ్యం కల్పించలేదన్నారు. బీసీ జనాభాలో 25 శాతానికి పైగా ఉన్నా కనీసం కార్పొరేషన్ కు నోచుకోలేదని, ఎన్నికల ముందు ప్రతి జిల్లా కేంద్రంలో బాలబాలికల హాస్టల్ కోసం రెండెకరాల స్థలం, మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్, ప్రతి ఏడది 1000 కోట్ల నిధులు కేటాయిస్తామని, కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి 22 నెలల గడుస్తున్నా ఇంత వరకు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం అగ్రవర్ణాలకు పెద్ద పీట వేస్తూ బీసీ వర్గాలను విస్మరిస్తుందన్నారు. జనాభాలో ఐదారు శాతం ఉన్న వారికే మంత్రులుగా, కార్పొరేషన్ల చైర్మన్లుగా నియమిస్తూ ప ఏకపక్షంగా వ్యవహరిస్తోందన్నారు. 80 వాతం వ్యసాయంపై ఆధారపడి జీవిస్తున్న మున్నూరుకాపులు ప్రభుత్వ సంక్షేమానికి నోచుకోవడం లేదని, కులగణనలో సైతం కేవలం ఐదు శాతం ఉన్నట్లు ప్రకటించారని, అన్ని రకాలుగా మున్నూరుకాపులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వం తన వివక్షపూరితమైన వైఖరిని మార్చుకోకుంటే ముఖ్యమంత్రి, మంత్రుల ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. గ్రామ, మండల స్థాయిలో సభలు ఏర్పాటు చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతామన్నారు. అనంతరం మున్నూరుకాపు పటేల్ విద్యార్థి, యువజన సంఘం జెండా, ఏజెండాను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు పటేల్ విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర నాయకులు శ్రీపతి సురేశ్ కుమార్ పటేల్, ఆన్నం శివ పటేల్, ఆయిత ప్రశాంత్ పటేల్, మామిడి వినోద్ పటేల్, శ్రీకాంత్ పటేల్, ఆకుల వెంకటేశ్ పటేల్, తోట సాయి పటేల్ సోమశెట్టి రాజేశ్, సాయిచరణ్ పటేల్, తెలంగాణ మున్నూరుకాపుల జర్నలిస్టు పోరం హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల అధ్యక్షులు పి. ఆరుణ్ కుమార్ పటేల్, దాదె వెంకట్ పటేల్ పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన వీరమల్ల శ్రీశైలం గౌడ్



గట్టుప్పల,వెల్మకన్య,అక్టోబర్12,(నిజం చెపుతాం):ఘట్టుప్పల మండలం వెల్మకన్నె గ్రామానికి చెందిన భీమనపల్లి యాదయ్య,కూతురు కావ్య నీట్ పరీక్షలో 393 వ ర్యాంకు సంపాదించింది.కానీ పేదరికము కారణముగా డాక్టర్ కోర్స్ చదువలేకపోతుంది.ఈ విషయం తెలుసుకున్న తెరట్పల్లి తాజా మాజీ సర్పంచ్,కాంగ్రెస్ నాయకులు వీరమళ్ళ శ్రీశైలం,మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శముగా తీసుకొని కావ్య ఎంబిబిఎస్,చదవటానికి తన వంతు గా 1,00,000/%-%ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల్ మండలం అధ్యక్షులు నామిని జగన్నాథం,రమణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ గట్టుప్పల్ మండలం అధ్యక్షులు భీమనపల్లి లింగస్వామి,వెల్మకన్య గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ నూర్ మహమ్మద్,గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు,ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# బాణాసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి



అక్టోబర్ 12 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం) దీపావళి సందర్భంగా భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి :: నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపీఎస్ప్రజల భద్రత, క్షేమం దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళి పండుగను ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ సూచించారు. బాణాసంచా విక్రయాల కోసం అనుమతి తప్పనిసరి. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసినా, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా విక్రయాలు జరిపినా, ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. దీపావళి నేపథ్యంలో బాణాసంచా తయారీదారులు, సరఫరాదారులు, విక్రయదారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పాటించ వలసిన భద్రతా చర్యలు దుకాణాల మధ్య కనీస దూరం పాటించాలి. అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలి. విద్యుత్ లైన్ల దగ్గర బాణాసంచా నిల్వ చేయరాదుమైనర్లు (చిన్నపిల్లలు) విక్రయంలో పాల్గొనరాదు. ప్రజలందరూ చట్టాలు, భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ కోరారు

# గంజాయి అమ్ముతున్న, సేవిస్తున్న ఐదుగురు యువకులను చేదించిన పోలీసులు...

**- మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి...**




మహబూబాబాద్, అక్టోబర్, 12,క్రైం రిపోర్టర్ (నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలో శనివారం టౌన్ ఎస్ఐ మౌనిక తన సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా స్థానిక నిజాంచెరువుకట్ట సమీపంలో ఐదుగురు యువకులు అనుమానాస్పదంగా ఉండి, పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా వెంటనే సిబ్బంది సహకారంతో వారిని పట్టుకుని వారిని విచారించగా చిన్న పొట్లాలుగా కట్టిన గంజాయిని విక్రయిస్తున్నట్లు గుర్తించాం అదుపులోకి తీసుకున్న వారిపేర్లు 1) లూనావత్ రవీందర్ తోకబోడుతండ, కురవి మండలం, 2) భూక్య వినోద్ , అయ్యప్పటెంపుల్ఏరియా, మహబూబాబాద్, 3) లావుడ్య పవన్, కాకతీయకాలనీ, మహబూబాబాద్, 4) భూక్య కుమార్, భవానినగర్ తండ, మహబూబాబాద్ 5) భూక్య సాయిరాం, జగ్యాతండ, కురవి మండలం అని చెప్పి, వీరారం తండాకు చెందిన బాదావత్ ప్రశాంత్ అను అతడు భద్రాచలం అరకు ప్రాంతాల నుండి గంజాయిని తక్కువ ధరకు తెచ్చి వారికి అమ్మేవాడని, అతని దగ్గర ఈ యువకులు గంజాయిని కొనుక్కొని తాగడమే కాకుండా ఇతరులకు విక్రయి స్తున్నట్టు ఒప్పుకున్నారు.. వారిని చెక్ చేయగా వారి వద్ద నుంచి చిన్న చిన్న పొట్లాలుగా కట్టిన సుమారు 1,27,500/- రూ,,ల విలువైన రెండున్నర కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు, మరియు ఐదుగురు యువకుల వద్ద నుండి ఒక బైక్ మరియు 5 సెల్ ఫోన్లు సీజ్ చేసి వారిపై కేసు నమోదుచేసి రిమాండ్ కు పంపినామని టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు.

# ఉప్పల్ మినీ శిల్పరామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్అక్టోబర్ 12 ( నిజం చెపుతాం )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం పావని శ్రీలత శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. ఆనంద నర్తన గణపతిమ్, నమశ్శివాయ, కృష్ణం కలయసఖి, ఝుయూత శాబ్దం, తీరు తీరు జవరాల, దశావతార శబ్దం అంశాలను చైత్ర, మనస్విని, శ్రేయ , సంధ్య, శ్రీవల్లీ, ప్రగ్య, వర్ష, ప్రణతి ప్రియా, శ్రేష్ఠ వర్ల, జాహ్నవి, రోషిని, కీర్తన, హరిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



# కే -ర్యాంప్.. కంప్లీట్ ఎంటర్‌టైనర్



కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న సినిమా 'కే ర్యాంప్'. రాజేశ్ దండ, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం దీపావళి సందర్భంగా ఈ నెల 18న థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. శనివారం ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో హీరో కిరణ్ మాట్లాడుతూ.. "కే ర్యాంప్' కంప్లీట్ ఎంటర్‌టైనర్.సందర్భాన్ని బట్టి ఫ్రస్టేషన్‌తో ఇప్పటి జనరేషన్ ఎలా మాట్లాడతారో నేనూ అలాగే మాట్లాడుతా. ఆ డైలాగ్స్‌తో ఎవరికీ ఇబ్బంది ఉండదు" అన్నారు. 'సినిమా మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది' అని డైరెక్టర్ జైన్స్ నాని చెప్పారు.నిర్మాత రాజేశ్ దండా మాట్లాడుతూ.. "ఈ దీపావళికి వస్తున్న నాలుగు సినిమాలు హిట్ కావాలి. అందులో మన తెలుగు హీరో కిరణ్ చేసిన 'కే -ర్యాంప్' ఒక మెట్టుపైనే ఉండాలి" అన్నారు. నటుడు వీకే నరేశ్, డైలాగ్ రైటర్ రవి, డీవోపీ సతీశ్‌రెడ్డి, మిగతా చిత్రబృందం పాల్గొన్నారు.

## పన్నెండో తరగతిలోనే ఫస్ట్ కిస్!

యుక్తి తరేజా.. 'రంగబలి' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన హర్యానా అందం. ఇటీవల మలయాళ సినిమా 'మార్కో'తో హిట్ కొట్టింది. ఇప్పుడు 'కే ర్యాంప్' సినిమాతో మరోమారు తెలుగు ప్రేక్షకులను పలకరించనుంది. కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 'కే ర్యాంప్'లో యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీటీమ్ వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటోంది.ఇందులో భాగంగా కథానాయకి యుక్తి తరేజా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి పలు ఆసక్తికర విషయాలను పంచుకుంది తన ప్రేమ వ్యవహారం, తొలి ముద్దు గురించి ఈ అమ్మడు నిర్మొహమాటంగా చెప్పేసింది. అవన్నీ ఇంటర్ ఏజ్‌లోనే అయిపోయాయి అని ఈ బ్యూటీ చెప్పిన నాటీ ముచ్చట్లు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది.

# మోగ్లీ వచ్చేది అప్పుడే



రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ 2025'. 'కలర్ ఫోటో' చిత్రంతో జాతీయ అవార్డు అందుకున్న సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న యూనిక్ రొమాంటిక్ యాక్షన్ డ్రామా సినిమా ఇది. టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. నిర్మాతలు శనివారం సినిమా విడుదల తేదీని ప్రకటించారు. డిసెంబర్ 12న థియేటర్ల లోకి వస్తుందని వెల్లడించారు. ఈ చిత్రంలో సాక్షి సాగర్ మడోల్కర్ హీరోయిన్. బండి సరోజ్‌కుమార్ ఒక బలమైన విలన్ పాత్రను పోషిస్తుండగా, హర్ష చెముడు మరో కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: కాల భైరవబీ డీవోపీ: రామ మారుతి ఎంబీ ఎడిటర్: కోదాటి పవన్ కళ్యాణ్‌బీ ఆర్ట్: కిరణ్ మామిడి.

## ప్రతిఘటన.. నన్ను సూపర్ స్టార్‌ను చేసింది!

'ప్రతిఘటన' సినిమా మాత్రమే కాదు.. ఓ సామాజిక చైతన్యం. రాజకీయ అండతో చెలరేగిపోతూ సమాజాన్ని సర్వనాశనం చేస్తున్న ఓ రౌడీని గొడ్డలితో తెగ నరికిన ఆధునిక ఝాన్సీరాణి కథే ఈ సినిమా. లేడీ సూపర్ స్టార్‌గా ప్రేక్షకుల గుండెల్లో స్థానం సంపాదించుకున్న విజయశాంతి ఈ చిత్రంలో తన నట విశ్వరూపాన్ని ప్రదర్శించారు. 1985, అక్టోబర్ 11న విడుదలైన ఈ మహిళా ప్రాధాన్య చిత్రంలో విజయశాంతి లీడ్ రోల్ పోషించారు. ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రూపొందిన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనం. ఈ సినిమా విడుదలై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ చిత్ర కథానాయకి, ఎమ్మెల్సీ విజయశాంతి స్పందించారు. "ప్రతిఘటన' సినిమా నాకు ఎప్పటికీ ప్రత్యేకం.







# ఎంగేజ్‌మెంట్ రింగ్ కనిపించిందోచ్!

తెర మీద ఒకే ఫ్రేమ్‌లో ఎన్నిసార్లు చూసినా ప్రేక్షకులు బోర్ ఫీలవ్వని జంట ఏదని అడిగితే అందరూ ఠక్కున చెప్పే పేర్లు.. విజయ్ దేవరకొండ రీల్ లైఫ్‌లో అంతగా మెప్పించిన ఈ జంట నిజ జీవితంలోనూ ఒక్కటి కాబోతున్నారంటూ ఇటీవల వార్తలు వస్తున్నాయి. వచ్చే ఫిబ్రవరిలో పెళ్లి చేసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే అక్టోబర్ 3న వీరి నిశ్చితార్థం జరిగిన విషయాన్ని సన్నిహితులు నిర్ధారించారంటూ వార్తలు వైరల్ అయ్యాయి.తాజాగా వీరిద్దరి చేతికి ఉంగరాలు కనిపించటం ఈ వార్తలకు బలం చేకూర్చినట్టవుతోంది. ఇటీవల పుట్టపర్తి వెళ్లిన విజయ్ దేవరకొండ ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. వాటిలో విజయ్ చేతికి బంగారపు ఉంగరం కనిపించడంతో అది ఎంగేజ్‌మెంట్ రింగ్ అంటూ అందరూ అభిప్రాయ పడ్డారు. మరోవైపు రష్మిక పంచుకున్న వీడియోలోనూ ఆమె వేలికి వజ్రపు ఉంగరం మెరుస్తోంది.రష్మిక తన పెంపుడు కుక్కతో కలిసి ఓ పాట వింటూ ఎంజాయ్ చేస్తున్న వీడియోను ఇన్‌స్టా వేదికగా పంచుకుంది. ఈ పోస్ట్‌కు తన అప్‌కమింగ్ మూవీ 'థామ్మా'లోని 'నువ్వు నా సొంతమా..' పాట గురించి వ్యాఖ్యలు జోడించింది. అయితే, నెటిజన్లు 'మేము ఎంగేజ్‌మెంట్ రింగ్ చూసేశాం' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. అంటే, తమ దృష్టి అంతా నేషనల్ క్రష్ వైపు కానీ, ఆమె ముద్దు చేస్తున్న ఆరా మీదుకు కానీ పోవటం లేదని..తమకు ఉంగరం వేలు ఒక్కటే కనిపిస్తోందని చెప్పకనే చెప్తున్నారు. విజయ్ కలిసి తొలిసారి నటించిన 'గీత గోవిందం' సూపర్ హిట్‌గా నిలిచింది. తర్వాత 'డియర్ కామ్రేడ్'తోనూ మరోమారు అలరించారు. ప్రస్తుతం రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్నారు.

# యాక్టర్స్ ఆ పనిచేయడం టైమ్ వేస్ట్: శరత్‌కుమార్



లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను ఖాతాలో వేసుకున్న యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ 'డ్యూడ్' చిత్రంతో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' భామ మమిత బైజు ఇందులో మరోమారు ప్రదీప్‌తో జత కడుతోంది. సీనియర్ నటుడు శరత్‌కుమార్ ఓ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ బహుభాషా చిత్రం అక్టోబర్ 17న విడుదల కానుంది. ఈ సందర్భంగా శరత్‌కుమార్ శు క్రవారం హైదరాబాద్‌లో మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఆసక్తికరమైన సమాధానాలిచ్చారు. ఆ విశేషాలివీ.. కథలో ముఖ్య భాగమయ్యే పాత్రలు చేయడానికి ఇష్టపడతాను. డైరెక్టర్ కీర్తిశ్వరన్ డ్యూడ్ కథ చెప్పారు. కథ అద్భుతంగా ఉంది. ప్రదీప్‌కి అంకుల్‌గా కనిపిస్తాను. నా పాత్ర కథలో చాలా క్రూషియల్. చాలా కొత్త పాయింట్. ఒక ఫ్యామిలీలో ఇలాంటి ఒక మేటర్ జరిగితే సొసైటీ ఎలా రియాక్ట్ అవుతుందనే కోణంలో డైరెక్టర్ చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారు. –ఇది రెగ్యులర్ సినిమాలా ఉండదు. కామెడీ హ్యూమర్ ఎమోషన్ అన్నీ డిఫరెంట్‌గా చూపించారు. ఈ క్యారెక్టర్ చేయడం చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. చాలా డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. అలాంటి క్యారెక్టర్‌ని ప్లే చేయడం కూడా చాలా డిఫికల్ట్.– నా క్యారెక్టర్‌కు ఉన్న రూల్స్, కండీషన్స్ డిఫరెంట్‌గా ఉంటాయి. మంచి కాన్ఫ్లిక్ట్ ఉంటుంది.